

ది జీరో పోయింట్

జె.వి. రమణమూర్తి

తూర్పు నుండి చీకటి చుట్టుకొచ్చి. పశ్చిమానికి ప్రాకిపోయింది. ఆ చీకటిని చీలుస్తూ – చినబాబు చితి, వెలుగును వెదజల్లుతూంది. ఉబికిన ప్రతి నరం తనలోని జీవాన్ని ధారపోసి చితిని మహోజ్వలంగా మండిస్తోంది, విడివడిన ప్రతి కీలు. దిక్కులు పిక్కటిల్లేలా ధ్వనిచేస్తూ. నభోంతరాళం నిండి. దివికి తన రాకకు చిహ్నంగా జయధ్వానం చేస్తూంది. చితి మంటలు వేయి నాల్కలతో. అతని కీర్తిని గానంచేస్తూ పైకి లేస్తున్నాయి.

తను చేసిన తప్పులకు క్షమాపణ చెప్పుకోవడానికా అన్నట్లు రామజోగి మాత్రం అక్కడ ఒంటరిగా మిగిలిపోయాడు గతం వెక్కిరిస్తోంది .....

ప్రమాదీచ 1973 ఉగాది కథల పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కథ

ది జీరో పోయింట్

"పెంద్రుడికి మచ్చలేదూ?....మరి.... ఆడెక్కడున్నాడు?....శివుడినెత్తిమీద!.... దేముడకన్నా మనంగొప్పా?.... ఏటి....? ఆడు నీకన్నా సిన్నోడా, పెద్దోడా?.... సెడ్డ పని సేశాడే అనుకో.... నాలుగు గదమా యించి...బుద్ధిసెప్పి....ఆడినిమంచి తోవన పెట్టాలకాని.... "ఏరై పోతా" నంటే.... రేపొద్దుట ఫలానోడి తమ్ముడు సిప్ప ట్టుకు తిరుగుతున్నాడంటే.... ఆ అప్పరి దిష ఎవుడిది? ....నీదా?....నాదా?...."

రామజోగి అక్కడికా మాటను ఆపి, చుట్టకొడిని చిటికెన వ్రేలుతో దులిపి, చుట్టను మరలా నోట్లో పెట్టుకున్నట్టు పదేళ్ళ తరువాత అతనికి యిప్పుడు జ్ఞాప కాని కొచ్చింది.

"నీవు ఎయ్యిసెప్పు...నచ్చ సెప్పు... ఆడితోను మరి పడలేనురా.....ఎలాగా వచ్చావు...."నీకింతా, నీకింతా" – అని నీవే బాగాలేసీ. ఆ తరవాత ఎవుడద్రుష్టం ఆడిది...." అనేసి వెంకటేశం, అతనికి అటు తిరిగి కూర్చున్నాడు.

"మేనల్లుడు, మేనమామ మాట యినాల. పెద్ద బుర్ర లేకపోతే, ఎద్దు బుర్రెట్టు కోవాల....యిరవై ఏల్ల క్రితం తండ్ర న్నోడు సచ్చిపోతే – ఈ కల్లుపేలని యెధవలని ప్రయోజకుల్ని సేసి పెంచు కొస్తే – ఈ నాటికి ఈ పెద్దోడికి, బుర్ర మీద కొమ్ములు మొలిసాయి. నా మాటే బేకాతరై పోతన్నాడే" – అనే భావం రామజోగి మనస్సును పాలను విరిచేసిన పెరుగు ముక్కలా విరిచేసింది. అతను మనస్సులోనే "సీ.....స్సీ...." అను కున్నాడు.

కాని, అతను స్వతహాగా పైకివచ్చిన పెద్దమనిషి, స్వప్రయోజకుడు, స్వకార్య దీక్షాపరుడు. అతని మనసులోని మాట— అటువంటి సమయాల్లో–అతని పెదవిపైని నవ్వులో జీర్ణించుకుపోయి– తన గళము లోని రవళిలో పడి, క్రిందుగా ఉదరంలోకి దిగజారిపోయి– అక్కడ అది రక్తంలో కలిసిపోయి, గుండెలోకి చేరి, మళ్ళీ తన నరాల్లోకి ప్రవహించి, ఆరడుగుల నిలు వునా నిండిపోతుంది.

'సరే! పెద్దోడినని పిలిపించావు.నీమాట కొట్టేలేక, అక్కడెన్ని పీకలమీద పను లున్నా వచ్చాను. నాకు తోసింది, మీమంచి కోరి సెప్పాను.... వినరూ....మీయిష్టం.., నాలుగెమలూ సింహం కథలాగవాలనుంది. అయిపోతారు.... పోయింది. మాట సెల్లం దగ్గిర మరెందుకూ?.... ఏటి?....వస్తాను" అంటూ లేచి కండువా సరిచేసుకున్నాడు రామజోగి,

"ఏటి మా(మా! మరి వచ్చి లాబ మేటి?.... తాడోపేడో తెంచీక, అర్ధాంత రంలో లెగిసిపోతే ఎలా(గ?...."

"నీను సెప్పిందేదోసెప్పాను. ఇప్పుడు తొందరేటి? అహా(! ఆడి నెత్తిన రొండు అచ్చింతలయినా యెయ్యకుండా, సేతులు కాల్సుకోమంతే– నలుగురూ నీ నోట్లో వూసీర్రా?.... ఏటి?....వొట్టి బుద్ధితక్కు వోడిలాగ మాట్లాడుతున్నావు. సరే....ఒక వారం పోయింతర్వాత వస్తాను...అప్పుడు సూద్దుంగాని" అని రామజోగి తన ఊరికి బయలుదేరిపోయాడు.

పోతే—

ఆ ఊరికి ఉత్తరాన–హిందూ దేశానికి హిమాలయంలాగ కొండ గుట్టల వరుస కాపలాగా నిలుచుంది. వాటి అడుగుభాగాన పెంటకుప్పల గోతులు – ఆ ఊరి పంట పొలాలకి ఎరువులను తయారు చేస్తూం టాయి. ఇంకొంచెం ఈవలగా, మెరక ప్రదేశంలో–కల్లాలు కంచెలు కట్టుకుని పడుంటాయి పగలంతా–రాత్రి–పడుపు పడు చులకు, వయసు కుర్రలకు అవి నందన వనాలలా స్వాగతం పలకడం అతిశయోక్తి కాదు. వాటికి కొంచెం ఈవలగా చిన్న చిన్న రాళ్ళగుంపులు, ఆ ఊరికి–మరుగు దొడ్లులేని కొరత తీరుస్తుంటాయి. అక్కడి నుండి ఓ వంద గజాలు ముందుకొస్తే ఆ ఊరిలోని మూడే మూడు వాసల్లో ఒక వాసకి పెరడు అమరి ఉంటుంది. అందులో దిదారు నూతులు, అక్కడక్కడా సెల లను పీల్చుకుని, కప్పలను పెంచుతుం టాయి.

పోతే–ఆ ఊరికి పశ్చిమాన–పదెకరాల భూదేవి– "అసూర్యం పశ్య"గా ప్రహరీ చుట్టుకొని ఉంటుంది. అందులో దక్షిణాన రెండెకరాల అంటు మామిడి తోటుంది. పశ్చిమాన – కొండంత లేసి గడ్డి వాములు ఏనుగుల్లా 'పడుకొని వుంటాయి. వాయ వ్యం– ఖడ్గ మృగాల్లాటి ఎనుబోతులకీ, నందిలాటి కోడెదూడలకీ, కామధేనువు ల్లాటి ఆవులకీ బంగరు ఛత్రం పడుతుంది. ఈశాన్యం – కంచు కటడం కట్టుకుని ధాన్యరాశిని ధనరాశిని ఒడిలో పొదివి పట్టు కుంటుంది,దానికి ప్రక్కగా–ఇంద్ర భవనం లాంటి గది వుంటుంది,

ఆ సంపదంతటికీ హక్కుదార్లు, మున సబు రామినాయుడు వంశజులు. రా మి నాయుడు కాలంలో ఆ జాగా ఇంద్రపురిలా ఉండేదట. కాని – కాలం రామినాయుడు కోసంగాని, వారి కుటుంబం కోసంగాని, దాని గౌరవ మర్యాదల కోసంగాని – ఆగ కుండా, వెనుకచూపు లేకుండా ముందుకు దూసుకుపోయింది. సరదాల సవ్వడులు గాని, ఏడ్పుల గోడులుగాని, నిట్టూర్పుల స్వనాలుగాని, మంటగలసిన మా న వత్వాన్నిగాని....దేనినీ తోడుగా తీసికొని పోకుండా....ఏకాకిగా, వెలుగు చీకట్ల లో బడి ముందుకు, ముందు ముందుకు పరు గెత్తి పోయింది కాలం! రామినాయుడు రెండో కొడుకు, చినబాబు యింకా ఐదు నెలలకి తన లోకంలో అడుగు పెడతాడని తెలియని కాలం—రామినాయుడి కట్టెను– ఊరికి దక్షిణాన– "వల్లకాటి చెరువు" గట్టు మీద తులసికోటలో దాచి పారి పోయింది.

బావే తే పరాయివాడు– పారిపోయాడు, గాని, తను అక్కను ఏ దక్షతా లేనిదానిగా చేయదలుచుకోలేదు. రామజోగి. ఆ ఆస్తి పాస్తులు పరులపాలు కాకూడదని నిర్ణయం తీసుకుని, వెంకటేశం చేతికందే వరకూ, తనే అక్కడుండి, అన్ని వ్యవహారాలు చూసిపెడతానని అక్కకి మాట యిచ్చి. అతను యిచ్చిన మాట తప్పలేదు.

చినబాబు, ఆ సంవత్సరం, భాద్రపద పౌర్ణమినాడు పుట్టాడు– ఆ వంశపయో వారాశికి చంద్రోదయ మయినట్లు.

"బావే నీ కడుపున పుట్టాడప్పా," అని రామజోగి అనిన మాటకి ఆమె సంతోషిం చిందో, విచారించిందో ఆమెకి తెలీదు. కాని నిర్లిప్తత, ఆమె ముఖాన్ని నిర్జీవంగా నిలిపి చూపించింది.

తరువాత–కాలం ఐదుసార్లు వసంతం జల్లుకుంది. ఆ వసంతోత్సవానికి కోకిల ఐదుసార్లు గాన కచేరీ చేసింది. కోకిల కంఠాన్ని జీరపోనీయకుండా, గున్నమావి ఐదుసార్లు చిగిర్చింది. ఐదోసారి చిగిర్చిన గున్నమావితోబాటు, రామజోగి మనస్సు– పెళ్ళయిన పన్నెండేళ్ళ తరువాత–ఆయేడు మొదటిసారిగా చిగిర్చింది. ఆశల చిటారు కొమ్మ చేతికందింది. తన కడుపున పుట్టిన చంటిపాప గంగమ్మ కేరుమంది.

ప్రసవించేదాకా
ప్రెగ్నిటోన్ ఉపయోగము
(రిజిష్టర్డ్)

ప్రథమ మాసముల వేవిళ్ళు, వాంతులు, మధ్యమాసముల నీరుచూపుట, నీరసము, గర్భస్రావ భయము, తర్వాత మాసముల గర్భవాతము,రక్తహీనత, అకాలప్రసవము వీటినుండి రక్షించుచు, సుఖ ప్రసవము విచ్చును.

అన్ని మందుల షాపులలో లభించును.

ఓషధి ఫార్మస్యూటికల్స్,
గుడివాడ. (కృష్ణా)

రామజోగి, తన అక్క కుటుంబానికి చేసిన నిస్వార్థ సేవను, తను పడినశ్రమను తిలకించి-పెద్దలు ప్రసన్నులై-ఇన్నేళ్ళకి అనుగ్రహించి, తనకి కూతురిని కాదు— అక్కకి కోడల్ని-చినబాబుకి పెళ్ళాన్ని-స్వర్గంనించే సరాసరి ఈ భూప్రపంచానికి పంపించారని-ఆ నిర్ణయం జవదాటితే, పెద్దలకి కోపం వచ్చి, ఆ వంశం నిర్వంశంగా శపించి తిరకపోరని....ఢంకామీద దెబ్బకొట్టి చెప్పగలగడం అతనికే చెల్లింది. అక్క కాదనలేకపోయింది.

ఇన్నేళ్లూ — వారి యావదాస్తినీ కంటికి రెప్పలా కాపాడిన రామజోగి, తననోట దుమ్ము పడకుండా — యిరు పక్షాలకూ — తనకు న్యాయమని తోచిన విధంగా — న్యాయంగా తన విధిని నిర్వర్తించడంలో— అజాగ్రత్త ఎప్పుడూ చూపలేదు.

ఇప్పుడు, చినబాబు, తనకి అల్లుడవడం స్థిరపడిన తరువాత, అతని చేతిలోని త్రాసుకి ముందు చూపు పుట్టుకొచ్చింది. ఆ త్రాసు నిర్ణయించిన న్యాయం ప్రకారం తను నడచుకోవడం, తన ధర్మం. అత నెప్పుడూ — కలలో కూడా— అధర్మానికి పూనుకుంటాడనుకోవడం అన్యాయం. అందుచేతనే అతను — ఆనాటినుండి.... ధర్మప్రకారం. అక్క ఆస్తిలో వచ్చే ఫలసాయం, కల్లం దాటించి, డబ్బుగా మార్పించి, తన ఊరికి— తన నమ్మిన బంటు రామయ్య చేతచేర్పించి.... అక్కడ ఆ రొఖ్ఖాన్ని యేటేటా.... చెక్కుముక్కగా స్థిరాస్తిగా స్థిరపరచుకున్నాడు.

ఆ విషయాన్ని గ్రహించిన వారు, రామజోగిని ఘనుడని మెచ్చుకున్నారు. తన వెర్రి మనసే అప్పుడప్పుడు, తప్పుడు ఆలోచనలలో తలదూర్చి— 'యిదన్యాయం' అన్నప్పుడు— "ఛస్! భడవా! ఏరులన్నీ ఎక్కడ కలుస్తున్నాయి?.... ఏమిటి?.... సముద్రంలో. ఇదీ అంతే మరి. నేను మోసుకొని పోతానా? అక్కడున్నా యిక్కడున్నా యిదంతా గంగమ్మదే కదా!....ఏటి?....అవునా?....మరి?, అన్నప్పుడు, తన వెర్రి మనసే మసికొట్టుకుపోయేది జవాబు తెలీక. ఆ విధంగా, గంగమ్మకి ఆరేళ్ళు వచ్చేసరికి... ఆమెపుట్టినందున.....సిరి....ఆ యింటికి ఆరు మూల్లు పద్దెనిమిది ఎకరాల పొలమై వృద్ధి చెందింది.

పోతే — కాలక్రమేణా— చినబాబుకి పదహారో యేడు పలుకరించింది. అతను రాజు కొడుకులా, అందంగా, సలాకులా సన్నంగా, పొడవుగా పెరిగిపోతున్నాడు.

ఆ వాళ నీలాటి రేవున — దేవరోల కాంతం — "తోటకాడలాగ పెరగడమే తెలుసునుగాని, వయ సెంతుందో ఎరికా?" అని తనని చూసి- ప్రక్కనున్న కనకంతో అనేవరకు—చినబాబుకి తను పెరిగిపోతున్నట్టు తెలీదు. దానిచేత అలా అనిపించుకోవడం తనకి చిన్నతన మనిపించింది.

ఆ ముఖంలోని చిన్నబోయిన ఛాయలను పొడగట్టిన రామయ్య "ఏమైంది సినబాబు....సింతలో వున్నట్టున్నావు?" అని అడిగేసరికి-చినబాబు విషయం అదన్నాడు.

"గాడిది కూతురికి కొవ్వెక్కువైపోయింది. నా కలాగనుంతే సెప్పుందును. దుమ్ములు పటపటలాడిపోను తొత్తు కూతు

టోషిబా పాప్యులారిటీ పోటీ

ఎంట్రీ ఫీజు లేదు — మీరు బహుమతిని గెలుపొందగలరు.



మొదటి బహుమతి : ఒక స్కూటరు వెస్పా లేక ఆల్విన్ రిఫ్రిజిరేటర్. 2వ బహుమతి : ఒక టేపు రికార్డరు, లేక ఆటోమాటిక్ కెమెరా లేక రేడియోగ్రాం, 3వ బహుమతి : (100)టోషీబా జపాన్ మోడల్ 3 బ్యాండ్ ఆల్‌వరల్డ్ ట్రాన్సిస్టర్లు ధర : రు. 275/— 4 వ బహుమతి : (10) టోషిబా జూనియర్ జపాన్ మోడల్ 3 బ్యాండ్ ఆల్‌వరల్డ్ ట్రాన్సిస్టర్ ధర : రు. 250/—

మీరు చేయవలసినది

8 (ఎనిమిది)నుంచి 23 (ఇరవై మూడు) వరకుగల అంకెలను నిలువుగా, అడ్డముగా, అయిమూలగా ఎటు కూడినా మొత్తము 62 (అరవై రెండు) వచ్చునట్లు ఒక అంకెను ఒకేసారి ఉపయోగించి పై ఖాళీగడులను పూరించవలయును.

ఎంట్రెన్స్ ఫీజు : ఎంట్రీ ఫీజు లేదు. ఇది ఒక పాప్యులారిటీ పోటీ మాత్రమే.

ఆఖరి పోస్టింగ్ తేదీ : 2-5-73. ఫలితం తేదీ : 5-5-73

సహాయము కొరకు 38, 2 నుంచి 17 అంకెలతో మొత్తము 62 నమూనా.

13	3	16	6
4	8	15	11
14	10	5	9
7	17	2	12

పోటీకి నిబంధనలు : (1) సాదా కాగితము ఉపయోగించాలి. (2) సవరణలు, దిద్దులు, కటింగులు కల ఎంట్రీలు అంగీకరించబడవు. (3) ప్రమోటర్ల తీర్మానము ఖాయమైనది మరియు చట్టబద్ధముగా న్యాయమైనది. ఈ పోటీ విషయములో ఇది ఒక ముఖ్యమైన షరతు. (4) ఎంట్రీలయొక్క సక్రమము మా అఫిషియల్ సీల్డు సొల్యూషన్‌తో సరిపోల్చి ఖచ్చితముగా చూడబడును. నగదుగా బహుమతి ఇవ్వబడదు (5) మొదటి బహుమతి : (1) అఫిషియల్ సొల్యూషన్‌తో సక్రమముగా వున్నట్లు కనుగొనబడినదానికి ఇవ్వబడును. (6) రెండవ బహుమతి : (1) పైన అడ్డముగా వున్న మూడు వరుసలలో సమానంగా వున్నదానికి ఇవ్వబడును. (7) మూడవ బహుమతి : (100) మా అఫిషియల్ సొల్యూషన్‌తో ఏ వరుసతోనైనా, సంఖ్యతోనైనా సమానముగా వున్నదానికి ఇవ్వబడును. (8) నాల్గవబహుమతి : డ్రాలో ప్రమోటరుకు సంతృప్తి నిచ్చిన పది (10)ఎంట్రెంట్స్‌కు ఇవ్వబడును. (9) గెలుపొందినవారికి పదరు బహుమతులు పొందుటకు పోస్టేజి, ప్యాకింగ్, లైసెన్సుఫీజు చెల్లించవలయును (10) 3 వ మరియు 4 వ బహుమతి గెలుపొందినవారు కూడా పైన తెల్పిన ఖర్చులతో కూడా ట్రాన్సిస్టరు ఖరీదులో సగం చెల్లించాలి. మరియు మా నిబంధనలకు, షరతులకు కట్టుబడి వుండాలి. (11) విలితములు పొందుటకు 45 పైసల పోస్టలు స్టాంపులు పంపాలి. (12) ఒక కుటుంబము ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. (13) అడ్రసు ఇంగ్లీషు లేదా హిందీలో వ్రాయాలి. (14) కటింగ్ లేక నిబంధనల కాపీ భవిష్యత్తులో ఉపయోగార్థము ఉంచుకోండి ఆఖరు తేదీని మార్చుకునే హక్కు ప్రమోటర్లకు గలదు.

Controller Contest :

ROLEX INDIA (W—62)

P. O. Box No. 1574, DELHI-6.

రుకి." మనసులోని విషపుకోరిక పురి విప్పింది.

మనిషిలోని స్వార్థం—ఎదుటివాడు నాశనమైపోయినా లెక్కచేయక, తన కోర్కె ఫలించేలా ప్రవర్తింపజేస్తుంది. జీవితంలో కొన్ని రోజులు మాత్రమే వెలిగి ఆరిపోయిన క్షణాలు జ్ఞాపకమొచ్చి, రామయ్య ప్రాణం ఉసూరుమంది. వాడిలో మోడై మిగిలిన కామవృక్షం, తిరిగి చిగర్చ నారంభించింది.

"కాని ఎదవది, దేనికైనా డబ్బుండాల. డబ్బు లేనోడు దమ్మిడీకి సెల్లడు. కాటో ఏసినా కర్రలా కాలిపోవాల్సిందే. అయితే మరి-ఈ కాంతం గుంట పనెలాగా?" అని మనసులో మథనపడే సమయాన—

"ఎర్రి యెదవా! ఎర్రి యెదవా!" అని తనను చూసి నవ్వుకుంటూ నడచిపోతూ కనిపించాడు రామజోగి, వాడి మనఃఫలకం మీద.

"ఆడు బాగుపడిపోతన్నాడు కాదూ! మరి ఆడేటి సేస్తున్నాడు" అనుకునే సరికి, వాడికి చినబాబు ఎరలా కనిపించాడు.

"ఔను. ఆడు మాత్రం యేటి సేస్తున్నాడు? ఈ దన్న డబ్బు కొట్టేసి, బాగుపడిపోడం లేదూ? మరి.... మనం ఈ డబ్బుకొట్టేస్తే పాపమేటి?" అనుకుని—పాపం కాదు కాబట్టి— చినబాబుని, ఎరగా ఉపయోగించుకోడానికి గేలం తయారు చేసుకున్నాడు

"నీవు సిన్నోడివి సినబాబూ! ఆ తొత్తు కూతురలాగ అందంటే నీకేటర్థమైంది సెప్పు?" అని ప్రశ్నించాడు. జవాబు రాదని వాడికి తెలుసు.

"దానికి నీమీద మనుసైంది. ఒక పాలి సూస్తావేటి?.... నీనున్నాను కదా. నికు భయమెందుకూ? గొప్ప సుకం గుంటాదిలే— రేతిరికి యేర్పాటు చేస్తాన్లే...." అని అరవై నాలుగు విద్యల్లో ఒకదానికి, చినబాబు చేత అక్షరాభ్యాసం చేయించడానికి, గురువుగా తనను తాను నియమించుకున్నాడు రామయ్య.

ఆ వేళ రాత్రి ఎనిమిది గంటలకి— ఊరికి పశ్చిమాన-వారి ఇంద్రభవనంలో. కాంతంని, ఏకాంతంగా దగ్గరగా కలుసుకున్నాడు చినబాబు. పక్క గోర్జీలో చింతచెట్టు రెమ్మమీద గుడ్లగూబ గుయ్యాళించే సమయాన ఒణుకుతున్న తన శరీరంతో, మొదటిసారిగా — శారీరికానంద సాగరాన "ఓనమాల" పడవమీద ప్రయాణమయ్యాడతను.

"దీనికే యింత వణికిపోతున్నావు. నీలు కారిపోతన్నావు .... నీవేం మొగోడివి?....పిట్టరిసిందని బయఁవేసిందా. సరి సరి...." అని కాంతం రెచ్చకొటింది. "యింకా యీ విద్యలో. గుణింతాలు, పాఠాలు గట్రా వుంటాయని" ఎన్నో విషయాలు తెలిపింది.

కాని, అవన్నీ ఆనాడు చినబాబుకి తల కెక్కడం లేదు. సుఖాన్ని భయం మింగేసింది. శరీరంలో కంపరం, గాఢాలింగనాన్ని కోల్పోయింది. దీనివలన ఒరిగేది నీరసం మాత్రమే"నని అతననుకున్నాడు. కాని రామయ్య అబద్ధం చెప్పాడనుకోడానికి అతని మనస్సు ఒప్పుకోలేదు. అందుకే

"రే పొస్తావా?" అని కాంతాన్నడిగాడు.

"అబ్బ! యేమాసే పిల్లడికి!" అని మాత్రం అని — చీకటి గోర్జీలోకి, నల్ల త్రాచులా జారిపోయింది కాంతం.

"నీకు ఈ యేల బాగుండదు. నాకు తెల్సు. కాని అలవాటు పడాల....ఒస్తాదిలె, ఎక్కడికి పోద్ది?" అని చినబాబు ఏమి అడక్కుండానే చెప్పుకుపోయాడు రామయ్య.

వారం తిరిగేసరికి, చినబాబుకి గుణింతాలొచ్చేశాయి. ఇరవై రోజులకే పాఠాలు గడగడ చదువుతున్నాడు. చదువుమీద శ్రద్ధ-పాపంలా—పెరిగిపోతూంది. యిది గ్రహించిన రామయ్య—

"—అద్దదీ....యిప్పుడు యినుము యేడెక్కింది. దెబ్బెయ్యాల" అనుకున్నాడు.

తరువాత మూడు రోజులు కొంత కాంతం జాడ మరచిపోయింది. చినబాబు తోక తెగిన మేక ఐపోతున్నాడు.

"ఆ లంజ కూతురు డబ్బడుగుతున్నది" అని ఊరుకున్నాడు రామయ్య. డబ్బులేక పోతే కాంతం లేదన్నట్టు.

"కాంతం లేకపోతే ఎలా?" అన్నట్లు చినబాబు, చిన్నబుచ్చుకు నిలుచున్నాడు.

"దాని కెటి. కొట్టు తాళం రాత్రికి పట్రా. ఆ సంగతీ నీను సూసుకుంతాను. నీకేం భయం లేదు" అని సూత్రీకరించాడు రామయ్య. కొట్టు తాళం కన్నా, కాంతం కౌగిలి బలవత్తరమైనదని వాడికి బాగా తెలుసు.

డబ్బు పెట్టెం దగ్గర నుంచి — ప్రతి ఫలం ఎక్కువ పొందాలని చినబాబుకి అనిపించింది. కాని తన శక్తిని మించి, అతనింకొక పిసరైన ఎక్కువ ఆనందం పుచ్చుకోలేకపోతున్నాడు. ఆ మాటే, దాపరికం లేకుండా రామయ్యతో చెప్పాడు

ఆ రోజు, రామయ్య— యింకో విద్యకి, చినబాబు చేత "ఓనమాలు" దిద్దించాడు.

"వాసన కొడతాది మొదాట్లో.... ఫరవా లేదు.... మందు పెదడు కెక్కితే ఏ వాసనా తెలీదు. ముందు ఓర్సుకోవాల" అని "అమృతం మొదట్లో గొంతులో మంట లేపుతుంది' అని చినబాబు అనుకునేటట్లు నమ్మించాడు. వాసన భరించలేకపోయినా, అనుభవం అద్వితీయమనిపించింది చినబాబుకి. ఇన్నాళ్ళ వరకు. యిలాంటి విద్య నేర్పనందుకు, అతనికి రామయ్యమీద కోపమొచ్చింది. యిపుడు — భయం అతని దగ్గరికి రావడానికి భయపడుతున్నాయి.

"సూడు....సరిగ్గా సమయానికి రాకపోయావా—నీనే మీ పెరట్లోకి ఎలిపొస్తాను అని అతనిప్పుడు కాంతంతో అనగలుగుతున్నాడు.

"అంతపాటి మొగోడివై పోయినావా... సూదాం" అనిన కాంత ఆ మరునాడు ఆలస్యం చేసింది సమయానికి రాకుండా.



అందుచేతనె. ఆనాడు రాత్రి ఎనిమిదిం పావుకి. కొండరాళ్ళ మొదట్లో. చినబాబు మొదటిసారి చరించాడు. తను చాలా సాహసం చేశాననుకున్నాడు. తన శక్తి మీద తనకి ఎనలేని నమ్మకం కుదిరింది.

"ఆ గదిలోకన్నా. యిక్కడే, యీ గడ్డిలోనే బాగుంది" అన్నాడు

"నీకింకా నిషా దిగలేదన్నమాట"_ కాంతం వెటకరింపు.

కొన్నాళ్ళకి - ఇంద్రభవనం, గడ్డివాము సోషలిస్టుల్లో కలిసిపోయాయి.

చిక్కంతా ఎక్కడంటే _ ఒకనాడు, కాంతం అనుకొని కనకమ్మను కలుసుకుని అదేచోట చినబాబు అనుభవించడంతో వచ్చింది. ఏదో ఒకనాటికి ఫర్వాలేదను కొంటే _ కనకమ్మే కాంతంకన్న బాగుం దనిపించడం _ కాంతంకి రాజ్యభ్రష్టతను సూచించే అపశకునంలా తట్టింది.

అందుకే - కాంతం, "నాకు పుట్టబోయే బిడ్డకి నీవే బాబువి" అని చినబాబుతో అన్న ప్పుడు - ఇందులో యింత గొడవుంటుం దని అతనికి ఆనాడే తెలిసొచ్చింది.

అయినా, ఒక వెయ్యి రూపాయిల ముందు ఏ గొడవా నిలువలేదనే సత్యాన్ని రామయ్య నిరూపించాడు.

కాని ఒకే ఒరలో రెండు కత్తులు ఇమ డకపోవడంతో, ఒరలో ఒరిపిడికి నిప్పు రవ్వలు తుళ్ళాయి. ఊర్లో పొగ లేచింది. యిల్లు అంటుకోకముందే - రామయ్య చిన బాబుని పక్క పట్నంలో _ వారవాడలో_ భద్రంగా, పొగలకు దూరంగా, సురక్షి తంగా దాచాడు. అయితే అక్కడ_ డబ్బుకి విలువలేదు. చినబాబుకి డబ్బుకి ఖాతరూ లేదు.

కాని, అతను పట్నం చేరిపోగానే, అతను రాసిచ్చిన ప్రామిసరీ నోట్లన్నీ ఊర్లో కాకుల్లా గోల పెట్టి, వెంకటేశం యింట్లో వాలాయి.

వంశ గౌరవం దృష్ట్యా _ ఈ తతంగ మంతా ఎరిగీ ఎరగనట్లూరుకున్న వెంక టేశం ఈ కాకుల గోలవల్లా, తన బాగు కోరే వారి హితవు వల్లా, మేన మామని రప్పించి, ఆస్తి పంపకం గురించి కోరడం _రామజోగి వచ్చి తిరిగి వెళ్ళడం జరిగి పోయాయి.

మళ్ళీ వస్తానన్న మాట, ఐదోనాటికి ముహూర్తం కట్టించి వచ్చి, వారం తిరిగే సరికి చినబాబు, గంగమ్మల వివాహం అతి వైభవోపేతంగా జరిపించేసి - అల్లుడ్ని, కూతుర్ని తనింటికి తీసుకుపోయాడు.

"అక్కడికి వీడొస్తే, ఆస్తంతా తగ లెట్టెస్తాడు. కాబట్టి వీడు యిక్కడే ఉండనీ ఆస్తి జాగర్త." అని రామజోగి, వెంక టేశంకి కబురెట్టాడు.



కాని—

కయ్యానికైనా, వియ్యానికైనా సమ ఉజ్జీ ఉండాలంటారు మరి. కాకలు తీరిన చినబాబు, ఏమి ఎరుగని గంగమ్మలది సమఉజ్జీ అనడం అసత్యం. ఆ సత్యాన్ని నిలబెట్టడానికి, కొత్త సినిమా పేరుచెప్పి_ కొత్తల్లుడు. అత్తారింటికి వెళ్ళిన మర్నాడే పట్నం చేరిపోయాడు.

వారం రోజులు వెతికి_ పటుకుని_ మామనే గొలుసు చినబాబుని అత్తారింటికి కట్టి తీసుకుపోయింది. కాని, మర్నాటికి, ఆ గొలుసును జార్చుకొని, కటిన కొయ్య మెడలోని బంగారు గొలుసుతోపాటు చిన బాబు తన సామ్రాజ్యానికి తిరిగివచ్చాడు.

రామజోగి తుప్పుపట్టిన గొలుసు కాడు.

పట్నాన్ని-పల్లెని, తిరుపతి, మంగా పురంలలాగ చూసుకోమన్నాడు అల్లుడ్ని. నలుగురి దగ్గర తలవంపులపాలు చెయ్య కుండా రాత్రికి గూడు చేరమన్నాడు. మామమాట కాదేలేక ఒక వారంరోజులు చినబాబు దేముడె పోయాడు.

కాని. ఆడే కాలు ఒక దగ్గర నిలుస్తుందా? నిలవదా?

"ఇచ్చిన మాట తప్పితే, తాగుబోతను కుంటారు. అబద్ధమైతేగదా అనుకొని ఎట్టి ఎదవలు"_అనుకున్న చినబాబు నలిగిన త్రోవలోనే నడవడం ప్రారంభించాడు.

"_ఆడిని మంచిదారిలో పెడదామని ఎంతో ప్రయత్నం చేస్తన్నాను. డబ్బు కెనకాడం లేదు. ఆడు ఆడింది ఆట, పాడింది పాట అయిపోయిందికదా.... ఒక్కమారు అన్నీ ఆపేసి, నిలేస్తే, ఏం ఉపద్రవం ముంచుకొస్తాదో అని బయంగా ఉంది.అయినా కొన్నాళ్ళు ఓపికపట్టి పోరితే మంచిదారి పట్టకపోడు. ఈ ఏడు ఆడు తగ లెటింది. ఇరవై యొక్క వెయ్యి ఐదొందల యాభై రూపాయిల పైసిలుకు. నా దగ్గిర నీకు తెలీం దేముంది. అంతా అప్పు సేసి సర్దుబాటు సేస్తున్నాను. వడ్డీలు అడ్డికి పడ్డయివ్వకపోతే, యెవడూ ఎర్రని యాగాని రాల్పడు కదా. ఏటి....? నీకు యేరే సెప్పాలా ? బుద్ధిమంతుడవు. కష్టసుకాలు తెలిసినోడివి. ఎలాగైన యేర్పాటు సేసి పాతిక వేలు పంపిస్తే, అసలు వడ్డీలు ఎవుడివి ఆడికి పారేసి, మన మర్యాద మనం కాపాడుకోవద్దా?" అని వెంకటేశంకి మామ కబురు చేశాడు.

అలా తెప్పించుకున్న డబ్బులో, రామ జోగికి చక్రవడ్డీకి చక్రవడ్డీ కాక, ఒకటో ఆరో వేయిమాత్రం మిగిలేది. అంతకంటే ఎక్కువ అతనేమి ఎప్పుడూ ఆశించలేదు. పోతే _ "ఓహో ; రామజోగంటే ఏటి. దేముడిలాటోడు" అని, అసలు విషయం ఎరుగనివారు, పొగిడిన పొగడ్త _ అతని కెందుకూ పనికిరాదని అతనికి తెలుసు.

పదేళ్ళు ఆపంపిణీఅలా జరిగిపోయింది. తరిగింది తరిగిపోతూనే ఉంది. పదకొండో యేడు _ రామజోగి పంపిన అదే లెక్కల వర్తమానానికి. వెంకటేశం విశదపరుస్తూ- "తమ్ముడైనా, కొడుకైనా. నాకు ఆడే గదాని. యిబ్బందులన్నీ ఓర్చుకుని, ఆడి కర్చులన్నీ బరిస్తూ వచ్చినాను. ఆస్తి, ఆస్తిలాగే వున్నాది. కాని, అప్పులు కుప్పలై పోయున్నాయి. ఆస్తికి, అప్పుకి తూకమేస్తే_ వొక ఎకరం

ది జీరో పోయింట్

పొలం మిగలడం గగనమైపోతాది. అదీ సరే. బూమికి సరైన బేరమొస్తే తప్ప ఆ ముక్కా మిగలడం, మిగలకపోడం సరిగ్గా సెప్పలేం. అప్పు, ఆదాయం యిషయాలు మాట్లాడుకుందుమ. ఎలాగ సెయ్యాలో తోచడంలేదు. నీవొక పాలి రా. 'అని మామకి వెంకటేశం కబురు చేశాడు అతనలా కబురు, అసలు గత సంవత్సరమే చెయ్యాల్సిందని, ఆ యింట వ్యవహారాలు తెలిసిన రామజోగికి బాగా తెలుసు. అంతేనా?...

"బెల్లం లేని దగ్గిర యే యెదవ సీమా సేరదు." అని అతనికి ఎప్పుడో తెలుసు. అందుకే పట్నంనుండి, అల్లుడు డబ్బుకి కబురెడితే—

"ఇక్కడ పైకి పటారం, లోన లొటారంగా వ్యవహారమంతా వున్నాది. అప్పులు తీరిస్తే మిగిలిపోయేవి— యింకా కొన్ని అప్పులూ చేతికి చిప్పాను. నీకు తెలీం దేటుంది?యిలాగైనా మేం బతకడం యిష్టం లేకపోతే—వచ్చి—యే యిషమైనా యిచ్చి సంపే. అప్పుడూ— యిక్కడ నీకు సిల్లిగవ్వ అయినా మిగలదు. కనుక యీపాలి మీ అన్నను అడిగి సూడు. వచ్చేయేటికి పంటకలిస్తే ఏవో తిప్పలు పడి పంపడానికి ప్రయత్నం సేస్తాను." అని మొండిచెయ్యి చూపాడు.

చినబాబుకి, చిర్రెత్తుకొచ్చింది ....

"నా ఆస్తి నాకున్నప్పుడు, నీ ముషి నాకక్కరలేదు. ఛీ! నీ ముఖం యీ జన్మలో మరి చూడను. నీవూ. నీ కూతురూ గంగలో దూకండి. నా జోలి మీ కక్కర లేదు" అని ఎకాఎకి పదకొండేళ్ళ తరువాత రాత్రి పడుతుండగా పుట్టిన భూమిమీద అడుగుపెట్టాడు.

అక్కడ, అన్నని కలుసుకుని అతను తెలిసికొన్నవి రెండే రెండు నిజాలు. ఒకటి తమ ఆస్తి హారతిగా ఎగిరిపోవడం, రెండు రామయ్య భూ కామందై, కాంతంని పబ్లిగ్గా ఉంచుకోవడం.

చినబాబు కళ్లు చీకట్లు కమ్మాయి పాలు పోసి పెంచినా పాములకు విషం పోదని తెలిసింది. మామ మీద అసహ్యం కసి పెరిగిపోయాయి. అన్న దగ్గర ముఖం చూపించలేక, వీధిలో పడ్డాడు. "అలా గెళ్లొస్తా" నని చెప్పి.

వీధి చివరన రామయ్య కనిపించి, "సినబాబూ ఎప్పుడు రావడం ఈయేల నీ బోజనం మాయింట కాడ" అని కూడా తిసుకుపోయాడు.

"మరిసిపోయుంతా వనుకున్నాం"— కాంతం పలకరింపు.



"అభిసారిక"

చిత్రం : పి. దుర్గాప్రసాదరావు, హైదరాబాద్

"బేగి బోజనం పెట్టే" అని కాంతంకి చెప్పి, బీరువాలోంచి బుడ్డీ తీశాడు. రామయ్య. ఆ కామందు కిప్పుడు, మద్యం, మాంసం, మానిని లేకపోతే దినం గడవదు.

కాంతం భోజనం వడ్డించింది. సిగ్గు, కోరిక దానిచూపులోచిందులాడుతున్నాయి. "కానీ — సినబాబు, ఆరంబించు" అన్నట్లు రామయ్య చూపులు.

"రామయ్యా! కక్కుర్తిపడి ఈ తిండికి వచ్చాననుకోకు. నీవు నాకు చాలా ఋణపడి ఉన్నావు. నీలాటివాడు, ఏ జన్మలోనూ నాకు ఋణపడి ఉండకూడదు. ఈ నాటితో ఆ ఋణం తీరిపోతే, నేను జన్మజన్మలకీ అదృష్టవంతుడ నౌతాను...."

"ఏ యమ్మ దగ్గిరీ మాటలన్నీ నేర్చుకున్నావు పిల్లడా?"—కాంతం కవ్వింపు.

"జీవితంలో గడువు తీరిపోతుందనుకున్నప్పుడు, యీ మాటలకి అర్థం బోధపడుతుంది. కాంతం, ఒకరు చెప్తే అర్థమయేవి కావు."

"శానా మారిపోయావు."

"అవును ఆనాడు నీవన్నట్లు తోటకాడలాగా. పొడవుగానే ఉండేవాడిని. నీవు నా పొడుగును యింకొంచెం పెంచావు. కాని, యీనాడు— సాయంత్రం పూట నీడలాగ— గోడలూ. మేడలూ దాటి, ఆకాశందాకా నేను పెరిగిపోయాను. ఇంకా. అవతలకి పెరుగుదా మనుకున్నా యింకేమీ లేదు. అక్కడ అందరూ ఆగిపోవాల్సిందే కాంతం...."

అన్నపానాదులు అయిపోయాయి.

"పూర్వంకన్నా పదింతలు పడుతున్నావు సినబాబూ...."

చినబాబు నవ్వి, లేచాడు. రామయ్య వెంట వస్తానంటే "అలవాటేకదా. భయం లేదు." అని వారించి, ఆ చీకట్లోకి జారిపోయాడు అతను.

ఆ చీకటిలో, అతనికి తోడుగా వెళ్ళడానికి అతని నీడకుకూడ తావు లేకపోయింది. ఏకాకిగా. ప్రకృతిలో ఒక బిందువులా అతను కదిలిపోయాడు.

అతని బ్రతుకుతోపాటు, తూర్పు తెల్లవారింది. సగం నీటినీ, సగం భూమినీ కరచుకుని, వల్లకాటి చెరువు నీటి అంచున పడుకున్న అతనిమీద — దట్టమైన పొగమంచులోంచి సూర్యుడు తన రత్నాల కన్నీటిని జార్చుతున్నాడు.

—కాని,

బ్రతికినన్నాళ్ళూ అతని ఉనికిని గమనించీ, గమనించక, అతని బాటను సరిదిద్దని సమాజం — అతను చచ్చాక, తిరోగమన పరిష్కార మార్గాన్ని అన్వేషిస్తోంది.

"చావుతో బరువు చచ్చిపోతుందా?" అని ఒక విమర్శకుడు తన్ను తాను ప్రశ్నించుకుని, విమర్శించుకుంటున్నాడు.

"ఛీ! ఛీ! చచ్చి సాధించే దేమిటి?" అని బ్రతుకుమీద తీపిచావని ఒక వయోవృద్ధుడు చీదరించుకుంటున్నాడు.

"ఛా! ఛా! ఎలాగూ చచ్చిపోయాడు... బ్రతికుంటే — అతనిచేత సంఘానికి పనికొచ్చే మంచి పనేదైనా, చేయింపించిన తరువాత — చచ్చిపోయినా బాగుండిపోను—" అని, సంఘాన్ని ఉద్ధరిద్దామనుకుంటున్న ఒక సంస్కర్త ఉసూరుమంటున్నాడు.

రెక్కలున్నా ఆడనివ్వని సమాజంలో, రెక్కాడితేనేగాని డొక్కాడని ఒక నిరుపేద — అరచేతులను పిడికిలిపట్టి, ఆ పిడికిట తన ప్రాణం పట్టుకుని, గుండెలకు చేర్చుకుంటూ — ఈ మృత్యువు ఏ క్షణానైనా తనను పొట్టను పెట్టుకో వచ్చనే భీతితో నిశ్చేష్టుడై నిలుచున్నాడు.

★